# ఏటీఎం సర్కారుపై విచారణేది?



- ఢిల్లీలో కాంగ్రెస్‌తో కుస్తీ.. రాష్ట్రంలో రేవంత్‌తో దోస్తీ
- అందుకే విచారణపై బీజేపీ సర్కారు వెనుకడుగు
- అడుగడుగునా తెలంగాణకు కేంద్రం అన్యాయం
- పసుపు బోర్డుకు పైసా ఇవ్వకుండా రిబ్బన్ కటింగా?
- బోర్డు కార్యాలయాన్ని ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

4

ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక



తెలంగాణ రౌండప్
పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్ | సోమవారం, 30 జూన్, 2025



## నేడే ప్రకటన?, క్లైమాక్స్‌కు చేరిన అధ్యక్ష ఎన్నిక

**హైదరాబాద్, (ప్రజాజ్వాల):** తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఉత్కంఠ నెలకొన్న వేళ.. ఇప్పుడు ఈ పదవికి పోటీలో ఉన్న ఇద్దరు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లలో ఒకరికి పదవి దక్కే అవకాశముందని విశ్వసనీయ వర్గాల సమాచారం. సోమవారం ఉదయం నూతన అధ్యక్షుడికి పార్టీ జాతీయ నాయకత్వం ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వనుంది. ఇక ఎన్నికల నిర్వహణకు కేంద్రం నుంచి నియమితులైన రిటర్నింగ్ అధికారిణి.. కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్నారు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ సోమవారం ఉదయం రానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరగనుంది. అయితే నామినేషన్ దాఖలు చేయబోయేది ఒక్కరే అన్న సమాచారం అందుతోంది. ఇటీవలి వరకు నాలుగైదు పేర్లు వినిపించినప్పటికీ.. ఆదివారం నుంచే ఈటల, రామచందర్‌రావుల పేర్లే ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, రాష్ట్ర నేతల అభిప్రాయాలను ఇప్పటికే జాతీయ నాయకత్వం సేకరించినట్టు సమాచారం. పార్టీలో సీనియారిటీ ఉన్న నేతగా రామచందర్‌రావుకు సంఘ్ వర్గం మద్దతుగా నిలిచినట్టు సమాచారం. అదే సమయంలో బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న నేపథ్యంలో ఈటల రాజేందర్ పేరుపై చర్చ ఎక్కువైంది. పార్టీ బాధ్యతలు తనకే అప్పగిస్తారని ఆయన విశ్వాసంతో ఉన్నారు. మరోవైపు అధ్యక్షుడి ఎంపిక అనంతరం పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎవరూ..?

### తెలంగాణలో మారింది అధికారం మాత్రమే..

# అవినీతి తీరు కాదు

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ, (ప్రజాజ్వాల):** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి మాత్రం పోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేవలం అధికారం మాత్రమే మారింది, కానీ దోపిడీ తీరు మాత్రం ఏమి మారలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఢిల్లీ పెద్దల ఏటీఎంగా మార్చుకున్నారన్నారు. ఆదివారం తెలంగాణ పర్యటనకు వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిజామాబాద్ రైతుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ, జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. 40 ఏళ్ల నిజామాబాద్ రైతుల పోరాటానికి ఎన్డీఏ ప్రభుత్వం ముగింపు పలికిందన్నారు. ఈ బోర్డుతో పాటు, భారత్ ఆర్గానిక్, భారత్ ఎక్స్‌పోర్ట్ సంస్థలను కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇకపై నిజామాబాద్ పసుపు ప్రపంచవ్యాప్తంగా తన ఖ్యాతిని మిగతా2లో



- గండిమైసమ్మలో ఫేక్ మేడలు
- నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణం
- ప్రముఖ నేత ఫోన్ చేయడంతో అధికారుల వెనకడుగు
- సర్వే నెంబర్ 166లో భారీ భవన నిర్మాణం
- స్టిల్ +2 అనుమతులతో స్టిల్+6 నిర్మాణం
- హాస్టల్ కోసం కమర్షియల్ కట్టడం
- రాజకీయనేతలకు దుండిగల్ అధికారులు దాసోహం
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనమే నిదర్శనం
- పేదోడికి ఓ న్యాయం పెద్దలకు మరోన్యాయమా?
- ప్రశ్నిస్తున్న స్థానికులు సామాజిక కార్యకర్తలు

2లో

### గండిమైసమ్మలో..

# ఫేక్ మేడలు

దుండిగల్ మున్సిపాలిటీలో అధికారులు అధికారపార్టీ నాయకులకు దాసోహం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారా? విధి నిర్వహణలలో వ్యత్యాసం చూపెడుతున్నారా? అంటే ఔననే సమాధానాలు గట్టిగా బలంగా వినిపిస్తున్నాయి. దుండిగల్ మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పేదోడికి ఒక న్యాయం పెద్దోడికి మరో రకమైన న్యాయమా అంటే అవుననే సమాధానం చెప్పకనే చెబుతున్నారు దుండిగల్ మున్సిపల్ అధికారులు. అందుకు నిదర్శనమే గండి మైసమ్మ సర్వే నెంబర్ 166లో స్టిల్+2 అనుమతులు తీసుకుని స్టిల్+6 నిర్మాణం చేపట్టడమే అంటున్నారు స్థానిక సామాజిక కార్యకర్తలు..

- దుండిగల్, ప్రజాజ్వాల

# గండిమైసమ్మలో ఫేక్ మేడలు

- నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణం
- ప్రముఖ నేత ఫోన్ చేయడంతో అధికారుల వెనకడుగు
- సర్వే నెంబర్ 166లో భారీ భవన నిర్మాణం
- స్టిల్ +2 అనుమతులతో స్టిల్+6 నిర్మాణం
- హాస్టల్ కోసం కమర్షియల్ కట్టడం
- రాజకీయనేతలకు దుండిగల్ అధికారులు దాసోహం
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనమే నిదర్శనం
- పేదోడికి ఓ న్యాయం పెద్దలకు మరోన్యాయమా?
- ప్రశ్నిస్తున్న స్థానికులు సామాజిక కార్యకర్తలు






**దుండిగల్, ప్రజాజ్వాల:** దుండిగల్ మున్సిపాలిటీలో అధికారులు అధికారపార్టీ నాయకులకు దాసోహం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారా? విధి నిర్వహణలలో వ్యత్యాసం చూపెడుతున్నారా? అంటే ఔననే సమాధానాలు గట్టిగా బలంగా వినిపిస్తున్నాయి. దుండిగల్ మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పేదోడికి ఒక న్యాయం పెద్దోడికి మరో రకమైన న్యాయమా అంటే అవుననే సమాధానం చెప్పకనే చెబుతున్నారు దుండిగల్ మున్సిపల్ అధికారులు. అందుకు నిదర్శనమే గండి మైసమ్మ సర్వే నెంబర్ 166లో స్టిల్+2 అనుమతులు తీసుకుని స్టిల్౦6 నిర్మాణం చేపట్టడమే అంటున్నారు స్థానిక సామాజిక కార్యకర్తలు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లో గత కొంతకాలంగా ఓ వ్యక్తి భారీ భవనం నిర్మిస్తున్నాడు. అక్రమ నిర్మాణం అని పలువురు పలు మార్లు ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ అధికారులు సైతం అక్రమ నిర్మాణంగా గుర్తించి కూల్చివేతకు వెళ్లిన సమయంలో సదరు నిర్మాణ దారుడు అడ్డుకోవడమే కాకుండా ప్రముఖ రాజకీయ నాయకుడి సోదరుడితో ఫోన్ చేయించడంతో అధికారులు చేతులెత్తేసి సలాం కొట్టి వెళ్లిపోయారని స్థానికంగా చర్చనీయాంశమైంది. దుండిగల్ మున్సిపల్ లో పేదోడికి ఒక న్యాయం, పెద్దల అండదండలున్న వారికి మరో న్యాయం అని దుండిగల్ మున్సిపల్ అధికారులు ప్రదర్శిస్తున్నారనే అనుమానాలకు ఈ భవనం నిదర్శనంగా నిలుస్తుందని చెబుతున్నారు.

### గండి మైసమ్మలో గాలిలో మేడలు

దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని సర్వే నెంబర్ 166లో ఓ ప్రయివేట్ స్కూల్ పక్కన నిర్మిస్తున్న ఆరంతస్తుల భవనాన్నిచూస్తే గాలిలో మేడ లాగే కనిపిస్తుంది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో టీఎస్ బిపాస్ చట్టం అనేది తుంగలో తొక్కేసిన అక్రమ నిర్మాణదారులకు అండగా అధికారులు నిలుస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి భారీగా గండిపడడమే కాకుండా అక్రమ నిర్మాణాలో అనేక ప్రమాదభరితమైన భవనాలు బిల్డర్లు నిర్మిస్తూ రెచ్చిపోతున్నారు. మౌలిక వసతుల కల్పన విషయాన్ని పక్కన పెట్టి తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నా అక్రమ నిర్మాణాలకు కొందరు నేతలు అండగా నిలుస్తూ తమ పబ్బం గడుపుకుంటూ గాలిమేడలకు ఊతమిస్తున్నారు. నాయకుల బెదిరింపులతో నిజాయితీ గల అధికారులు అటువైపు కన్నెత్తి చూసేందుకు హడలి పోతున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# ఘనంగా మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం






**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ హాల్లో ఆదివారం కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ముఖ్య సలహాదారులుగా మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త, సలహాదారులుగా అముర ఇంద్రసేనా గుప్త, రేగూరి ప్రవీణ్ గుప్త, ఈ కృష్ణమూర్తి గుప్త, యెర్రం శ్రీనివాస్ గుప్త, ఆకుల ప్రసాద్ గుప్త తదితరులను నియమించుకున్నారు. అధ్యక్షులుగా వాస శ్రీనివాసులు గుప్త, కార్యదర్శిగా దారం ఇంద్రసేన గుప్త, కోశాధికారిగా సోమిశెట్టి పవన్ కుమార్ గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేరాల శ్రీనివాస్ గుప్త, పొలిటికల్ కమిటీ చైర్మన్ గా ఆకుల ప్రభాకర్ గుప్త ఉపాధ్యక్షులు,సహా కార్యదర్శులు, సహా కోశాధికారులు, కమిటీ సభ్యులు, యువజన విభాగం, సేవాదల్ విభాగం అధ్యాత్మిక విభాగం, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకా రం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత గుప్త, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు చందా నాగభూషణం గుప్త, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ గుప్త, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్లు రావుల శేషగిరి,జగన్,బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్,జిల్లాలోని కొన్ని మండలాల అధ్యక్షులు జగద్గిరిగుట్ట,షాపూర్ నగర్,గాజులరామారం, సూరారం,చింతల్,సుచిత్ర, సుభాష్ నగర్ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, సభ్యులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్‌రావుకు మళ్లీ బెదిరింపులు..

- మావోయిస్టుల నుంచి కాల్స్ వచ్చినట్టు అనుమానం?
- ఎట్టిపరిస్థితుల్లోనూ చంపేస్తామని హెచ్చరికలు



**హైదరాబాద్, (ప్రజాజ్వాల):** బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు మళ్లీ బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఇటీవలే ఆయనకు కొందరు ఆగంతకులు కాల్ చేసి చంపేస్తామని బెదిరించడంతో ఆర్మ్‌డ్ సిబ్బందితో ఎస్కార్ట్ వాహనాన్ని రక్షణగా ఇచ్చారు. ఆదివారం మళ్లీ రెండు కొత్త ఫోన్ నంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చినట్టు రఘునందన్‌రావు తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, లేకుంటే ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని, త్వరలోనే చంపేస్తామని వార్నింగ్ ఇచ్చినట్టు చెప్పారు. 9489556347, 7365035440 నంబర్ల నుంచి బెదిరింపులు రావడంతో పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. అయితే, ఫోన్ చేసిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు చంపడానికి ఐదు బృందాలు రంగంలోకి దిగాయని చెప్పినట్టు తెలిసింది. దీంతో రఘునందన్‌రావు మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తెలంగాణలో మారింది అధికారం మాత్రమే.. అవినీతి తీరు కాదు

(మొదటిపేజీ తరువాయి)

చాటుతుందన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని విపక్షాలపై ఆయన విరుచుకుపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి మాత్రం పోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేవలం అధికారం మాత్రమే మారింది, దోపిడీ తీరు మాత్రం మారలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలకు ఏటీఎంగా మారిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం “ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల అవినీతికి పాల్పడితే.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు దానిపై విచారణ జరిపించట్లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని.. అందుకే బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ కప్పిపుచ్చుతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఇన్నాళ్లు ఉన్న కేసీఆర్ కుటుంబ పాలన పోయి, ఇప్పుడు ఢిల్లీ కుటుంబ పాలన వచ్చిందన్నారు.



# పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్

- చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:** పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవస్థానం ఆవరణలో కొండడి యాదవ రావు కు రూ. 60వేలు, కడలి సత్యనారాయణకు రూ. 37,500, భల్లం ఉషారాణికి రూ.35,000, బి విజయరామ రాజుకు రూ.32,500, బి విట్టల్ కు 60,000ల చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ఉపేంద్రను సన్మానించిన రమణి మల్యాల




**బాచుపల్లి, ప్రజాజ్వాల:** కౌసల్య కాలనీ ప్రెసిడెంట్, 17వ వార్డ్ బీజేపీ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ , ట్రెజరర్ రంజిత్ ల పైన చార్జీషీట్ రాసి కోర్టుకు పంపిన సిఐ ఉపేంద్ర విధినిర్వహణ అభినందనీయమని కాలనీకి చెందిన ఆశజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల అన్నారు. కాలనీ డబ్బులు రూ.13లక్షలు శివప్రసాద్, రంజిత్ లు తమ వ్యక్తిగత ఖాతాకు మళ్లించి, లెక్కలు చెప్పకుండా ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఫిర్యాదు మేరకు కేసును సిఐ ఉపేంద్ర విచారణ జరిపి రాజకీయ ఒత్తిడికి లొంగకుండా ఎఫ్ఐఆర్ చేసి ఛార్జిషీట్ రాసి కేసును కోర్ట్ కు పంపించారని, ఆదివారం సీఐని కలిసినప్పుడు ప్రజా ధనం ప్రజల వద్దకు చేరాలి అనే ఆయన మాటలు బాగున్నాయని, వారికి శాలువా, పట్టుపంచెలతో సత్కారం చేసిన రమణి మల్యాల, కృష్ణ యాదవ్ లు తెలిపారు.

## మహాదేవపురంలో గుమగుమలాడే రుచులతో

# ఘనంగా శ్రీనివాస హెూటల్ ప్రారంభం







- అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్లు, అభిమానులు
- సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్‌కు అతిథుల అభినందనలు
- అందరికి రుచికరమైన భోజనం అందించాలి
- అందరి మన్ననలు పొంది దినదినాభివృద్ధి చెందాలి
- ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపిన అతిథులు, అభిమానులు

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం మహాదేవపురంలో భోజన ప్రియులకు, వివిధ ప్రాంతాల వచ్చే వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలనే సంకల్పంతో శ్రీనివాస హెూట్ల ను ఏర్పాటు చేశామని కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ కోటగడ్డ శ్రీనివాస్, కిరణ్ కుమార్ లు తెలిపారు. ఆదివారం నూతనంగ ఏర్పాటు చేసిన శ్రీనివాస హెూటల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి స్థానిక కార్పొరేటర్లు గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్ , సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ రామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు కార్పొరేటర్లు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస హెూటల్ కస్టమర్లకు కొత్తతరం రుచులని అందిస్తూ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్ యాదగిరి రెడ్డి, స్థానిక నాయకులు తెలంగాణ సాయి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, పలువురు, జర్నలిస్టులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు దాసరి రాహుల్ ప్రదీప్ జన్మదిన వేడుకలు





- ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు



**కూకట్‌పల్లి, ప్రజాజ్వాల:** కేపీహెచ్‌బీ కాలనీ పుట్టినరోజు అంటే వ్యక్తిగత వేడుక కానీ, ఆ వేడుకను సామాజిక సేవకు అంకితం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ దాసరి, ఆయన టీం సభ్యులు మరోసారి చాటుకున్నారు. ఆదివారం తన జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తిరుమల పుణ్యక్షేత్రంలో ఉండగా, కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ కాలనీలో ఆయన కార్యాలయం వద్ద రాహుల్ అభిమానులు, 'టీం రాహుల్' సభ్యులు భారీ సేవా కార్యక్రమాలతో ఆయన ఆశయాలకు అండగా నిలిచారు. తల్లిదండ్రుల స్మారకార్థం సేవా యజ్ఞం దాసరి శ్రీనివాసరావు, మైనేని ప్రసన్నల జ్ఞాపకార్థం రాహుల్ ప్రదీప్ ఎంతోకాలంగా నిర్వహిస్తున్న సేవా యజ్ఞాన్ని ఆయన పుట్టినరోజున టీం రాహుల్ సభ్యులు కొనసాగించారు. రాహుల్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సుమారు 800 మంది నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టారు. ఆయన టీం సభ్యులు రాహుల్ పేరుమీద పేదల ఆకలి తీర్చడం చూపరులను ఆకట్టుకుంది. అనాథల మెుహంలో ఆనందం ఇదే స్ఫూర్తితో టీం రాహుల్ సభ్యుడు అర్జున్, ఆర్.జె ఫౌండేషన్ ద్వారా అనాథ శరణాలయాల్లోని పిల్లలకు ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు. పసి హృదయాలు ప్లకార్డుల రూపంలో తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్న తీరు అక్కడున్న వారిని కదిలించింది. ఒక వ్యక్తి పుట్టినరోజు వేడుక, సామూహిక సేవా కార్యక్రమంగా మారడం, సమాజానికి స్ఫూర్తిదాయకమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీం రాహుల్ ముఖ్య సభ్యులు ఎడ్ల రంజిత్, ఇప్ప.రాకేష్, బుల్లెట్ రవి, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శ్రీను, అర్జున్, హరి, సత్య, శంకరయ్య, మణి, శ్యామ్సుందర్ పాల్గొన్నారు.

# ఏటీఎం సర్కారుపై విచారణేది?

- ఢిల్లీలో కాంగ్రెస్‌తో కుస్తీ.. రాష్ట్రంలో రేవంత్‌తో దోస్తీ
- అందుకే విచారణపై బీజేపీ సర్కారు వెనుకడుగు
- అడుగడుగునా తెలంగాణకు కేంద్రం అన్యాయం
- పసుపు బోర్డుకు పైసా ఇవ్వకుండా రిబ్బన్ కటింగా?
- బోర్డు కార్యాలయాన్ని ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, (ప్రజాజ్వాల):** రేవంత్ సర్కారు ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన హోంమంత్రి అమిత్‌షా ఈ విషయంపై ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐతో ఎంక్వైరీ చేయించేందుకు అడ్డొస్తున్నదేమిటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ఢిల్లీ కాంగ్రెస్‌తో కుస్తీ పడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో దోస్తీ చేయడంలోని ఆంతర్యమేమిటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని ఆదివారం ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

**అప్పుడు మోదీ..ఇప్పుడు షా**

గతంలో ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారని, కానీ దర్యాప్తు మాత్రం మరిచిపోయారని కేటీఆర్ ఎద్దేవాచేశారు. ఇప్పుడు ఇదే తరహాలో అమిత్‌షా రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తున్నదని విమర్శలు గుప్పించి.. విచారణకు ఆదేశించకపోవడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవాచేశారు. 'ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా తెలంగాణకు వచ్చి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనాన్ని లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతుంటే కండ్లప్పగించి చూస్తారా? కాంగ్రెస్‌కు అడ్డుకట్ట వేయడం చేతగాదా?' అని ప్రశ్నల వర్షం కురిపించారు.

**కాళేశ్వరంపై బురద´జల్లడమెందుకు?**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డులు తిరగరాసి పంజాబ్‌ను తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలవడంలో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరంపై అమిత్‌షా బురదజల్లడం దురదృష్టకరమని కేటీఆర్ పేర్కొన్నారు. ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ మంజూరు చేయకుండా అన్యాయం చేసిన ఘనత బీజేపీకే దక్కిందని మండిపడ్డారు.

**రిబ్బన్ కట్ చేస్తే ఏం ప్రయోజనం?**

'బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా దగా చేసిన కేంద్రం.. బోర్డు ఆఫీసుకు రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేమిటి? కనీసం సొంత భవనం కూడా నిర్మించకుండా కేసీఆర్ హయాంలో కట్టిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు పెట్టడం సమంజసమేనా? అసలు పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?' అని కేటీఆర్ నిలదీశారు. గత జనవరి 14న కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ నిజామాబాద్‌లోని ఓ హోటల్‌లో వర్చువల్‌గా ప్రారంభించారని, మళ్లీ ఇప్పుడు అమిత్ షా ప్రారంభించడం వల్ల కలిగే మేలు ఏమిటో అర్థంకావడంలేదని ఎద్దేవాచేశారు.

**తెలంగాణ హక్కులను కాలరాస్తున్న కేంద్రం**

ఏపీలోని టీడీపీ సర్కారు చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు నదుల అనుసంధానం ముసుగులో కేంద్రం బంగారు బాటలు వేస్తూ తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తున్నదని కేటీఆర్ నిప్పులు చెరిగారు. విభజన చట్ట ప్రకారం అడవి బిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి పాతరేయడం, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఐటీఐఆర్‌ను రద్దు చేయడం తెలంగాణ ప్రజలకు చేసిన ద్రోహం కాదా? అని నిలదీశారు. పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని, ఈ కంపెనీ నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాలకు స్వస్తిపలికి, వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? అని నిలదీశారు. అడుగడుగునా తెలంగాణకు దగా చేస్తున్న బీజేపీని ప్రజలు నమ్మబోరని, ఆ పార్టీ ఏనాడూ అధికారంలోకి రాబోదని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించే బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు.

# సమాజ సేవలో అంకితభావానికి గౌరవం

- వంగూరి యాదవ రెడ్డికి విశిష్ట పురస్కారం
- ప్రముఖ హ్యూమనిస్ట్ వంగూరి యాదవ రెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు
- ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డు అందజేత



**రంగారెడ్డి జిల్లా, ప్రజాజ్వాల:** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం, గిరి కొత్తపెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వంగూరి యాదవ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తరపున ఆయనకు ఈ గౌరవం కలిగింది. భాగ్యనగరంలోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలోనీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ఏషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ,స్ఫూర్తి అకాడమీ అధినేత చెన్నారెడ్డి చేతుల మీదుగా వంగూరి యాదవ రెడ్డి గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్, కన్స్యూమర్ ఫోరం ద్వారా సామాజిక సేవ, పార్కింగ్ నిబద్ధత, వాటర్ బాటిల్స్ మీద ఎమ్మార్పీ ఏర్పాటు వంటి సేవలు, అన్ని విభాగాల్లో వంగూరి యాదవ్ రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించామని నిర్వాహకులు తెలిపారు. కరోనా సంక్షోభ సమయంలోను పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న యాదవ రెడ్డి సేవలు ప్రశంసనీయం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ... వంగూరి యాదవ రెడ్డి సేవా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత, విలువలతో కూడిన జీవనశైలి ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా చేశాయని పేర్కొన్నారు. వంగూరి యాదవ రెడ్డి స్పందిస్తూ....ఇన్నేళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ రూపంలో గుర్తింపు రావడం సంతోషంగా ఉంది అని, దీనికి నా సేవలను గుర్తించి, నిన్ను ప్రతిపాదించి, ఈ అరుదైన గౌరవం దక్కడానికి కారకులైన బహుముఖ ప్రజ్ఞాశాలి నా స్నేహితుడు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అని, వెంకన్న బాబు కు సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ప్రతి ఒక్కరూ తమ తమ స్థాయిలో సామాజిక బాధ్యతను పంచుకుంటూ పని చేస్తే సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని యాదవ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీకి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లికార్జున నగర్‌లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి

- కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి పరిధిలోని మల్లికార్జున నగర్ లో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. మల్లికార్జున్ నగర్ కాలనీ వేలి కాలనీ వాసులతో పరిశీలించి సదరు అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా డ్రైనేజీ, సీసీ రోడ్స్ మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, సిద్దనోల్ల సంజీవ రెడ్డి, శివ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పీజేఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**జగద్గిరిగుట్ట, ప్రజాజ్వాల:** జగద్గిరిగుట్ట చౌరస్తా కూడలిలో పీజేఆర్ విగ్రహానికి పాలాభిషేకం పీజేఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలి పి జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి పిజిఆర్ పేరు ఏర్పాటు చేయడంతో కృతజ్ఞతలు తెలిపిన జగద్గిరిగుట్ట పీజేఆర్ అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు పంతుల సాయికుమార్ పటేల్ మాట్లాడుతూ.. ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం అని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ పీ. జనార్ధన్ రెడ్డి పేరు ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీజేఆర్ అభిమానులు లింగయ్య, భాష్పాక యాదగిరి, పరశురాం, సామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, శ్రావణ్, చరణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.






## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023 లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణకుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచందర్‌పై సంచలన ఆరోపణలు చేసిన స్వేచ్ఛ కూతురు..





**హైదరాబాద్, (ప్రజాజ్వాల):** యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అనేక ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. తన కూతురి చావుకి పూర్ణ చందర్ కారణం అంటూ స్వేచ్ఛ తల్లిదండ్రులు ఆరోపించారు. ఆ తర్వాత పూర్ణ చందర్ లేఖ విడుదల చేయగా, ఇందులో స్వేచ్ఛ తన తల్లిదండ్రుల వలన మానసిక ఆవేదన చెంది సూసైడ్ చేసుకుందని ఉంది. ఇక మధ్యలో ఎంట్రీ ఇచ్చిన స్వేచ్ఛ కూతురు నా పైన వేధింపులకి పాల్పడ్డాడంటూ ఫిర్యాదు చేసింది. దాంతో పోక్సో కేసు పెట్టి పూర్ణ చందర్‌ని అరెస్ట్ చేశారు. అయితే పూర్ణ చందర్ మాత్రం తన లేఖలో స్వేచ్ఛ కుమార్తెను తన కన్న కూతురిలా చూసుకున్నానని..స్కూల్లో చేర్పించి ఫీజులు కడుతున్నానని పేర్కొన్నాడు.

# నల్ల పోచమ్మ సన్నిధిలో ఏరులై పారుతున్న మద్యం






- షాపు కిరాణం...మద్యం వ్యాపారం
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- నిద్రమత్తులో మామూళ్లకు దాసోహం
- వాటాలు ఇస్తున్నాం మాకేంటి భయం
- అధిక రేట్లకు విక్రయిస్తూ నిలువు దోపిడీ
- మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారం
- దైవదర్శనానికి వచ్చిన భక్తుల జేబులు ఖాళీ

**కౌడిపల్లి, ప్రజాజ్వాల:** ప్రసిద్ధిగాంచిన ఆలయం వద్ద మద్యం ఏరులై పారుతుంది. మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం విక్రయం కొనసాగుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ప్రసిద్ధి గాంచిన ఆలయం వద్ద ఇంత విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని పలువురు మండి పడుతున్నారు. అమ్మవారి ఆలయానికి పది అడుగుల దూరంలో యతేచగా బహిర్గంగా రెట్టింపు ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ భక్తులను



నిలువు దోపిడీ చేస్తున్నారు. మెదక్ జిల్లా రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఈ తతంగం కొనసాగుతుంది. బహిరంగ మద్యం విక్రయాన్ని సదరు వ్యాపారులు యతేచగా కొనసాగించి డబ్బులు దండుకుంటున్నారు.నల్ల పోచమ్మ ఆలయం ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం వివిధ షాపులకు గాను ప్రతిఏటా వేలంపాట నిర్వహించి షాపులను వ్యాపారస్తులు దక్కించుకుంటారు. కిరాణం ఇతర వ్యాపారం అని వేలంపాటలో తీసుకొని యతేచ్ఛాగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు . నల్ల పోచమ్మ ఆలయం వద్ద విచ్చలవిడిగా మద్యం వ్యాపారం కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా అధిక ధరల గురించి ప్రశ్నిస్తే మేం బరాబరి ఎక్సైజ్ అధికారులకు డబ్బులు ఇస్తున్నాం ఏం చేసుకుంటారో చేసుకోండి అని ఎదురు తిరుగుతున్నారని పలువురు వాపోయారు. పేరుగాంచిన పుణ్యక్షేత్రం కావడంతో వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు అమ్మవారి దర్శనానికి వస్తుంటారు. వారి అవసరాలకు షాపులలో కొనుగోలు చేద్దామంటే అధిక రేట్లు విక్రయిస్తున్నారని వాపోతున్నారు. కాయకష్టం చేసుకుని అమ్మవారి దర్శనానికి వస్తే జేబులు ఖాళీ అవుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత బహిరంగంగా వ్యాపారస్తులు దండుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం. కిరాణా షాప్ ల పైన వ్యాపారమని రూములు తీసుకుని వాటి వెనకాల సిట్టింగ్ రూములను తలపించేలా రూమ్ లో ఏర్పాటుచేసి మద్యాన్ని విక్రయిస్తున్నారు. బహిరంగంగా ఫ్రిడ్జ్ లలో డిస్ప్లే పెట్టి అమ్ముతున్న పట్టించుకున్న నాథుడే లేడు. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం వద్ద ఇలా మద్యం విక్రయం అధిక ధరలు దడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు పైసా పైసా కూడా పెట్టుకుని పుణ్యక్షేత్రానికి వస్తే జేబులకు చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని అక్రమ మద్యం అమ్మకాలను అడుకట వేయాలని కోరుతున్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల కార్యక్రమం





- పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** నియోజకవర్గం దుండిగల్ దుండిగల్ లో కుమ్మరి సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి, పిట్ల కృష్ణ, మధుసూదన్, ఆకుల మధు, వీరేష్, రాజు, రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం, రాజు, రవి, కృష్ణ, కుమ్మరి సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు...